## ఏపీలో ఒంటిపూట బడులు ఎప్పటినుంచో తెల్సా.? పూర్తి వివరాలు..

గత పదిరోజుల నుంచి తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 10 గంటల తర్వాత అడుగు బయటపెట్టాలంటే చాలు.. జనాలు జంకుతున్నారు. విపరీతమైన ఎండ, ఉక్కపోతతో సతమతమవుతున్నారు.వైద్యులు అయితే.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలు, వృద్ధులు బయటకు రావద్దని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెరుగుతోన్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో విద్యార్థులకు మార్చి 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులను ప్రకటించింది. ఆ రోజు నుంచి తెలంగాణలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూల్స్‌కి ఇది వర్తించనుంది.తెలంగాణలో అయితే సరే.. మరి ఆంధ్రప్రదేశ్‌లో హాఫ్ డే స్కూల్స్ ఎప్పటి నుంచి మొదలు కానున్నాయన్నదే ఇప్పుడు అందరిలోనూ మెదులుతున్న ప్రశ్న. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపుగా ప్రతీ ఏటా మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు అమలులోకి వస్తాయి. కానీ ఈసారి ఆంధ్రప్రదేశ్ ఇది కాస్త ఆలస్యం అయింది. అయితే తాజాగా ఇందుకు సంబంధించిన అప్‌డేట్ వచ్చేసింది. ఏపీలో ఒంటిపూట బడులు ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని తెలుస్తోంది. ఈ ఏడాది పాఠశాలలు ఆలస్యంగా మొదలుకావడం వల్లే.. హాఫ్ డే స్కూల్స్ విషయంలో లేట్ అయిందని రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్ ఒకరు తెలిపారు. దీ

RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386    85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 03 సంచిక : 333 బుధవారం 06-03-2024 పేజీలు :04 వెల:రూ. 2.00

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి..!

గవి గట్టులో బోరు నీటి సౌకర్యం..!

ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ నాగరాజ్,



శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్:పెద్దకడబూరు మండలంలోని గవి గట్టు గ్రామంలో వేసవి కాలంలో నీటి కష్టాలు దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ నాగరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం తాగునీటి బోరు వేయించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగరాజ్, మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు, జలజీవన్ మిషన్ కింద గ్రామ ప్రజలకు దాహార్తిని తీర్చడానికి బోరు వేయించామని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## పల్లకిలో ఉత్సవాలను జయప్రదం చేయండి..!

కురువ సంఘం తాలూకా అధ్యక్షులు దిటకటి భీరప్ప..!






శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్దకడబూర్ మండలంలోని కల్లుకుంట గ్రామంలో వెలసిన యాదగిరప్ప స్వామి పల్లకిలో మహోత్సవాలు ఈనెల 10న జరుగుతాయని కురువ సంఘం తాలూకా అధ్యక్షులు దిట్టకటి బీరప్ప, మంగళవారం తెలిపారు, పల్లకి ఉత్సాహాల సందర్భంగా భక్తులు స్వామి వారికి పల్లకి మోస్తూ కాలు నడకతో మంత్రాలయం నది ఒడ్డున చేరుకుంటారన్నారు, చెట్నేపల్లియాదిగిరప్ప కల్లుకుంట పూజారి అల్లప్ప, మసీద్ పురం వనికేరప్ప ,స్వామి వారిని పల్లకిలో మోస్తూ పాదయాత్ర చేస్తారన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఆదేశాలతో హైదరాబాద్ కు వెళ్లి పించన్ పంపిణీ

,వాలెంటరీ కే, బ్రహ్మయ్య..!

శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్:పెద్ద కడుబూరు మండలంలోని చిన్న తుంబలం కు చెందిన వాలంటరీ కె ,బ్రహ్మయ్య ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కి వెళ్లి పింజరి ఇస్మాయిల్, అనే రోగికి మంగళవారం పింఛన్ అందజేశారు,వైయస్సార్ పెన్షన్ కానుక ద్వారా మూడు వేల పింఛను అందజేయడం,తో పింజరి ఇస్మాయిల్ సంతోషం వ్యక్తం చేశారు, అందుకు సహకరించిన ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు వాళ్లు కుటుంబ సభ్యులు తెలిపారు,







## ప్రమాణ స్వీకారం చేస్తా.. వైజాగ్‌లోనే ఉంటా..

సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు..



ఆంధ్రప్రదేశ్ లో విజన్ విశాఖ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. విశాఖపట్నం వేదికగా మార్చి 5న ఉదయం 11 గంటలకు రాడిసన్ హోటల్?లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొన్నారు. అలాగే ఈ సమావేశంలో పాల్గొనడానికి స్థానిక పారిశ్రామిక వేత్తలతో పాటు దేశ విదేశాల నుంచి పలువురు పారిశ్రామిక వేత్తలు విశాఖకు వచ్చారు. ప్రభుత్వం సంక్షేమానికే పరిమితమైందన్న ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధితో పాటు భవిష్యత్ ప్రణాళికలను ముఖ్యమంత్రి జగన్ స్వయంగా వివరించారు. ఈ ఈవెంట్?లో రాష్ట్ర మంత్రులు విడదల రజినీ, అమర్నాథ్ తోపాటు ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. విజన్ విశాఖ పేరుతో ఆంధ్రప్రదేశ్ డెవలప్మెంట్ డైలాగ్ విత్ సీఎం అంటూ ఒక క్యూ అండ్ ఏ సెషన్?ను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందుకోసం వివిధ రంగాలకు చెందిన 2000 కి పైగా ఆహ్వానాలు పంపారు. పారిశ్రామిక వేత్తలతో పాటు టూరిజం, వైద్య, విద్య ఇలా అన్నీ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.విశాఖ అభివృద్ధి పథంలో ఎలా ముందుకు సాగుతోంది, భవిష్యత్ ప్రణాళిక ఎలా ఉండబోతోందన్న దానిపై ముఖ్యమంత్రి ప్రెజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ప్రధానంగా వెస్ట్ కోస్ట్?కు ముంబై ఎలానో, ఈస్ట్ కోస్ట్ కి గేట్ వే విశాఖ కాబట్టి ముంబై?ను మించిన సిటీగా మార్చాలన్న లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వివరించింది. అదే సమయంలో విశాఖలో తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్లు లాంటి మౌలిక సదుపాయాలకు సంబందించి పదిహేను వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను సీఎం జగన్ ప్రారంభించారు. వీటితో పాటు విశాఖలో ప్రస్తుతం ఉన్న జీవీఎంసీ భవనం స్థానంలో వంద కోట్లతో సువిశాలమైన భవనాన్ని ప్రభుత్వం నిర్మిస్తోంది. దానికి ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ సమావేశంలో ప్రసంగించారు వైఎస్ జగన్.ఎన్నికల తర్వాత తాను వైజాగ్‌లోనే ఉంటానన్నారు. వైజాగ్‌లోనే ప్రమాణస్వీకారం చేస్తానని చెప్పారు. పదేళ్లలో హైదరాబాద్, చెన్నైకు పోటీగా విశాఖను నిలపాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. అమరావతి సహా రాష్ట్రంలో ఏ ప్రాంతానికీ తాను వ్యతిరేకం కాదని మరోసారి స్పష్టం చేశారు. అందుకే అమరావతిని శాసన రాజధానిగా ప్రకటించానన్నారు. కర్నూలును కూడా న్యాయ రాజధానిగా ప్రకటించినట్లు ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు. అమరావతి అభివృద్ధికి రూ. 1లక్ష కోట్లుపైనే ఖర్చు చేయాలన్నారు. ఇవాళ లక్ష కోట్లు అనుకుంటే.. 20 ఏళ్లలో 10-15 లక్షల కోట్లు అవుతుంది. అదే వైజాగ్ విషయానికొస్తే.. బేసిక్ ఇన్‌ఫ్రా ఉంది కాబట్టి కాస్త అవసరమైన మెరుగులు దిద్ది సుందరమైన నగరంగా తీర్చిదిద్దడంతోపాటు విశాఖ మంచి రాజధాని అవుతుందని వివరించారు. ఐకానిక్ సచివాలయం, ఉద్యోగులు విశాఖ వస్తే.. మొత్తం మార్పు కనిపిస్తుందని వెల్లడించారు సీఎం జగన్. అప్పుడు దేశం మొత్తం మనవైపే చూస్తుందని చెప్పారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీ వర్సిటీ ఇక్కడికి రావాలి.. దీంతోపాటు అత్యాధునిక సాంకేతికతపై ఇక్కడ బోధన జరగాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం శరవేగంగా నిర్మాణం అవుతోందని అలాగే భోగాపురానికి ఆరు లేన్ల బీచ్ కారిడార్ రోడ్ తయారవుతోందని చెప్పారు. అలాగే విద్యా విధానంలో కీలక మార్పులు తెస్తున్నామన్నారు. చదువులన్నీ జాబ్ ఓరియంటెడ్ గా ఉండాలని.. క్వాలిటీ చదువుల కోసం ప్రత్యేక కరిక్యూలమ్ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

## సిఎం జగన్‌కి ఉన్న నిబద్ధత ఎవరికీ లేదు: సజ్జల

అమరావతి,మార్చి5: ఆయా వర్గాల్లో నాయకత్వం పటిష్టత కోసం ముఖ్యమంత్రి జగన్ ఎంతో కష్టపడ్డారని.. జగన్‌కి ఉన్న నిబద్ధత మరెవ్వరికీ లేదని ఎపి ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన వడ్డెర ఆత్మీయ సమావేశంలో సజ్జల మాట్లాడుతూ.. అన్ని వర్గాల మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వారి నాయకత్వ పటిష్టకు చట్టం చేసి మరీ చర్యలు తీసుకున్నారని చెప్పారు. 2014 ఎన్నికల తర్వాత 23మంది వైసిపి ఎమ్మెల్యేలను లాక్కొని జగన్ ను తొక్కాలని చంద్రబాబు కుట్ర చేశాడని.. అయినా, జగన్ నిలబడ్డారని అన్నారు.ఇన్నేళ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు బిసిలకు గురించి మాట్లాడలేదని.. ఇప్పుడు అధికారం కోసం బీసీలపై ప్రేమ పుట్టుకొచ్చి హామీలను ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబుకు బలం ఉంటే.. పొత్తులు ఎందుకు పెట్టుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు.

## ఏ పార్టీ అయితే బీసీలకు టికెట్లు కేటాయిస్తుందో ఆ పార్టీలకే మా మద్దతు

: రాష్ట్ర బీసీ ఉపాధ్యాక్షులు దస్తగిరి నాయుడు

ఆదోని/శ్రీ ప్రస్థానం(ప్రతినిధి)ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన స్థానిక బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. బీసీ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు ఆదోని డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పెద్దహరివాణందేవేంద్రప్ప మరియు ఆదోని తాలూకా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ శావలి, వీరు మాట్లాడుతూ, ఇప్పుడు జరగబోయే 2024 ఎలక్షన్లలో ఏ రాజకీయ పార్టీ అయితే బీసీ జనాభా థామాషా ప్రకారం గా అసెంబ్లీ మరియు పార్లమెంట్, సీట్లు కేటాయిస్తుందో ఆ రాజకీయ పార్టీకి బీసీల మద్దతు ఉంటుంది. ఏ రాజకీయ పార్టీ అయితే బీసీల



డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో డిమాండ్లు పొందుపరచని పార్టీలకు 2024లో గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. డిమాండ్లు : బీసీలకు చట్టసభల్లో 50% శాతం రిజర్వేషన్లకు పార్లమెంట్లో బిల్లు పెట్టే విధంగా తీర్మానం చేయాలి.రాష్ట్ర బడ్జెట్లో బీసీల వాటా 50 శాతం కేటాయించాలి.కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు ఆయా రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలి. కేంద్రంలో బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నందు బీసీలకు మినహాయించాలి. లేదా బీసీ ఆక్ట్ ను తీసుకురావాలి.రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య కల్పించేటట్లు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. బీసీ విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి. నాణ్యమైన విద్యను అందించాలి. కులవృత్తి కోల్పోయినటువంటి బీసీ కులాలను గుర్తించి ఆయా కులాలకు 1000 కోట్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఎలాంటి పూచి కత్తు లేకుండా 80% సబ్సిడీతో లక్ష నుండి 50 లక్షల వరకు రుణాలు ఇవ్వాలి. నామినేటెడ్ పోస్టులను బీసీలతో నింపాలి అన్ని రాజకీయ పార్టీలు బీసీల అభివృద్ధికి తోడ్పాటు కు అందించాలి. ఏ పార్టీ అయితే బీసీలను విస్మరిస్తే ఆ రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పడంతో పాటు అన్ని జిల్లాలు మండలాలు గ్రామీణ స్థాయి వరకు బీసీ రాజ్యాధికారమే ఒక ఎజెండాగా తీసుకొని ఓటు మాదే సీటు మాదే అనే నినాదంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,పూలే ఆశయాలను ముందు తీసుకెళ్తామని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో డివిజన్ గౌరవ సలహా దారులు ధనాధపురం శేషన్న, ఆదోని పట్టణం ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనివాసులు, తాలూకా గౌరవ సలహాదారులు బండారి రాజేశ్వరరావు వీరభద్ర, మరాఠి వెంకటేశులు,బి మల్లేశ్వరప్ప డాక్టర్ యు. సోమశేఖర్,మోహన్, కత్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి..

మండల ఎంపీడీఓ. పి.వి. సుబ్బా రెడ్డి..

దొర్నిపాడు, మార్చి:5, శ్రీ ప్రస్థానం న్యూస్ :- వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డు ద్వారా అందించే ఉచిత ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీఓ. పి.వి. సుబ్బా రెడ్డి, అన్నారు.. మంగళ వారం నాడు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలోని ప్రజలకు ఎంపిడిఓ, అధ్వర్యంలో గ్రామ వాలెంట్రెర్ల ద్వారా కొత్తగా మంజురైన వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డులను నేరుగా లబ్ది దారుల ఇళ్ళ వెళ్ళి పంపిణీ చేసినట్లుగా ఆయన తెలిపారు.. అనంతరము ఆయన మాట్లాడుతూ మండల గ్రామీణ ప్రాంతాల్లో నీ ప్రజలందరికి మెరుగైన వైద్య ఆరోగ్య సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో రూ. 5 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకూ వివిధ రకాల ఉచిత వైద్య సేవలను పొందేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త వైఎస్సార్ హెల్త్ కార్డుల జారీ చేయటం జరిగిందన్నారు...ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు, మహేష్, ఉసేని,నాగర్జున, వెంకట నారాయణ,శ్రీనివాసులు,సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు, పాల్గొన్నారు..



## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి..

ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకులు, భూమా జగత్ విఖ్యాత రెడ్డి,

దొర్నిపాడు,మార్చి:05, శ్రీ ప్రస్థానం న్యూస్:- తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి, అన్నారు.మంగళవారం నాడు మండలంలోని డబ్ల్యూ. గోవిందిన్నే గ్రామంలో రెండవ రోజు కూడా బాబు షురిటీ యువత భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలుకుతూ సాదరంగా ఆహ్వానించారు...అనంతరం భూమా జగత్ విఖ్యాత రెడ్డి, మండల, గ్రామ స్థాయి టిడిపి నాయకులు, సిద్ది సత్యం,తో భూమా అభిమానులు కలిసి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అమలు చేస్తున్న భవిష్యత్ గ్యారెంటీ పథకాల పై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేస్తూనే రానున్న ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజక వర్గం టి డి పి - జన సేన కూటమిలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా భూమా అఖిల ప్రియ,కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఏరాసు ప్రసాద్ రెడ్డి, మహేశ్వర రెడ్డి,బాబు, అంజి, భూమా అభిమానులు కార్యకర్తలు, పాల్గొన్నారు...



## ఎన్నికల సామాగ్రి డిస్పాచ్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సృజన..!

ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఎస్పి కృష్ణ కాంత్,..!



శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్:మంత్రాలయంలోని శ్రీ పరిమళ విద్యానికేతన్ హై స్కూల్ లో ఏర్పాటు చేయనున్న మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రి డిస్పాచ్ సెంటర్ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సృజన తనిఖీ చేశారు, ఎన్నికల సామాగ్రి డిస్పాచ్ సెంటర్ లో ని వసతులపై ఆరా తీశారు, ఇక ఏవైనా కొరత ఉంటే సమకూర్చాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ,ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఉన్నత పై అధికారులు పాల్గొన్నారు,

# సంపాదకీయం

బుధవారం 06-03-2024

## టార్గెట్ సౌత్ వ్యూహం ఏంటీ

ఊరకరారు మహానుభావులు-అన్నట్టుగా అగ్రనాయకులు ఒక రాష్ట్రానికి వచ్చారంటే చాలా ముందు వెనుక ఆలోచిస్తారు. పైగా.. 'మీకిది-మాకది' అన్నట్టుగా మారిపోయిన రాజకీయాల్లో నాయకులు ఊరికేనే ఏమీ చేయరు. ఈ నేపథ్యంలో అత్యంత బిజీ షెడ్యూల్‌లో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు రోజుల పాటు దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటనను పెట్టుకున్నారు. వరుసగా ఆయన మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. తెలంగాణ, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలకు ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. దీని వెనుక చాలానే వ్యూహం ఉందని అంటున్నారు పరిశీలకులు. తెలంగాణలో గత ఏడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించుకుంది. అయితే, అనూహ్యంగా ఈ వ్యూహం సక్సెస్ కాలేదు. కానీ, అనుకున్నస్థాయి కంటే కూడా ఎక్కువ స్థానాలు గెలుచుకుని.. బీజేపీ బలపడుతోందనే సంకేతాలు పంపించింది. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మొత్తం తెలంగాణ 17 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. వీటిలోనూ ఎస్సీ, ఎస్టీలు ఉన్న ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ వంటి కీలకమైన లోక్ సభస్థానాలపై రాజకీయ పక్షాల దృష్టి ప్రధానంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటన.. పైగా ఆదివాసీలు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్‌లో 56 వేల కోట్ల రూపాయల అభివృద్ధిపనులకు శంకు స్థాపనలు వంటివి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కనీసంలో కనీసం.. 17 స్థానాలకుగాను 10 చోట్ల అయినా విజయం దక్కించుకుని తీరాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్న దరిమిలా.. ప్రధాని పర్యటనకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. ఇక, ఆయన సోమవారం ఒక్కరోజుతోనే తన పర్యటనను ముగించుకోవడం లేదు. మంగళవారం మరోసారి తెలంగాణకు రానున్నారు. హైదరాబాద్ లో పలు అభివృద్ధి పనులకు మళ్లీ శ్రీకారం చుట్టనున్నారు. అదేవిధంగా సంగారెడ్డి జిల్లాలో కూడా ప్రధాని పర్యటిస్తారు. ఇదంతా కూడా ఎన్నికల వ్యూహంలో భాగంగానే జరుగుతున్న పర్యటనగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాడులోనూ ఈ సారి.. బలమైన పక్షంగా బీజేపీ ఎదగాలని నిర్నయించుకుంది. ఈ రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు 39 ఉన్నాయి. గత 2019 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి కేవలం ఒకే ఒక్క స్థానంలో విజయం దక్కించుకుంది. దీంతో వచ్చే ఎన్నికల నాటికి ఇక్కడ బలంగా పుంజుకోవాలని భావిస్తున్న బీజేపీ.. ప్రత్యేక దృష్టి పెట్టింది. "కాశీ తమిళ సంగమం" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహించి.. ఇక్కడి వారిని కాశీకి తీసుకువెళ్లి విశ్వనాథుని దర్శనం చేయించడంతోపాటు.. వారితో ప్రధాని మమేకమయ్యారు. ఇక, కొన్నాళ్ల కిందట ప్రధాని మోడీ ఇక్కడ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే, ఆయన మూడోసారి కూడా వారణాసినే ఎంచుకున్నారు. రేపు ఒకవేళ.. మరో నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని బావిస్తే.. ఆల్టర్నేట్‌గా తమిళనాడునే ఎంచుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రధాని తమిళనాడు పర్యటనకు అత్యంత ప్రాధాన్యం పెరిగింది. ఒడిశాలోనూ ప్రధాని పర్యటించనున్నారు. ఇక్కడ ఈ ఏడాది ఏపీతోపాటు అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. పైగా ఇక్కడ బీజేపీకి తెలంగాణలో మాదిరిగా బలమైనవాయిస్ వినిపించే నాయకులు కూడా ఉన్నారు. మరోవైపు.. అధికార బీజేడీలో నాయకత్వ పరిస్థితి డోలాయమానంలో ఉంది. సీఎం నవీన్ పట్నాయక్ వృద్ధుడు కావడం, అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటుండడం.. తమిళనాడుకు చెందిన ఓ ఐఏఎస్ అధికారినీ వీఆర్ ఎస్ తీసుకునేలా ప్రోత్సహించి ఆయనకు పార్టీ పగ్గాలు అప్పగించడం వంటి పరిణామాలు ఆసక్తిగా మారాయి. అయితే..దీనిని కొందరు జీర్నించుకోలేక పోతున్నారు. ఈ నేపథ్యంగా ఆ గ్యాప్‌ను తమకు అనుకూలంగామార్చుకుని పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో మేలు చేకూర్చుకునే వ్యూహంతో ప్రధాని ఇక్కడ పర్యటనలకు షెడ్యూల్ ఖరారు చేసుకున్నారనేది పరిశీలకుల అంచనా. ఏదేమైనా.. మోడీ దక్షిణాది పర్యటనల వెనుక అతి పెద్ద వ్యూహమే ఉందని అంటున్నారు పరిశీలకులు.

# మాడుగులలో ట్రైయాంగిల్ ఫైట్

విశాఖపట్టణం, మార్చి 5 , ఉమ్మడి విశాఖ జిల్లాలోని మరో నియోజకవర్గం మాడుగుల. ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో ఉంది. ఈ నియోజకవర్గానికి తొలిసారి 1952లో ఎన్నికలు జరిగాయి. ఇప్పటి వరకు 16సార్లు ఎన్నికలు జరిగాయి. ఆరుసార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా, 4సార్లు కాంగ్రెస్, రెండుసార్లు వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో 2,15,571 మంది ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 1,04,981 మంది, మహిళా ఓటర్లు 1,10,584 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నియోజకవర్గంలో మహిళా ఓటర్లది పైచేయిగా ఉంది. మాడుగుల నియోజకవర్గం 1952లో ఏర్పాటైంది. తొలి ఎన్నికల్లో కేఎల్పీ నుంచి పోటీ చేసిన బీజీ నాయుడు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఐ.సత్యనారాయణపై 3,226 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1955లో జరిగిన ఎన్నికల్లో పీఎస్పీ నుంచి పోటీ చేసిన డీఎస్ మూర్తి తన సమీప ప్రత్యర్థి ప్రజా పార్టీ నుంచి పోటీ చేసిన టి.విశ్వనాథంపై 4,858 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1962లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన తెన్నేటి విశ్వనాథం విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన డీఎస్ మూర్తిపై 18,006 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఇదే ఏడాది ఈ నియోజకవర్గాన్ని రెండుగా చేశారు. బొడ్డం పేరుతో ఏర్పాటైన నియోజకవర్గానికి ఎన్నికలు నిర్వహించగా, కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఏ.దశావతారం విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి స్వతంత్ర పార్టీ నుంచి పోటీ చేసిన జీబీ అప్పారావుపై 228 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1967లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి దేవి రమా కుమారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఎస్ భూమిరెడ్డిపై 20,257 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కళావతి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఎస్ భూమిరెడ్డిపై 5344 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1978లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన కె రామునాయుడు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన జి ఆదినారాయణపై 437 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1983లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ పోటీ చేసిన రెడ్డి సత్యనారాయణ ఇక్కడ విజయాన్ని దక్కించుకున్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన తన సమీప ప్రత్యర్థి డీఎన్ బొడ్డుపై 16,882 ఓట్ల తేడాతో విజయాన్ని సాధించారు. 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన రెడ్డి సత్యనారాయణ మరోసారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కె రామునాయుడపై 28,421 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1989లో జరిగిన ఎన్నికల్లో మూడోసారి రెడ్డి సత్యనారాయణ గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కె రామునాయుడుపై 10,084 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1994లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన రెడ్డి సత్యనారాయణ వరుసగా నాలుగోసారి ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కేఎస్ అప్పారావుపై 27,091 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1999లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన రెడ్డి సత్యనారాయణ వరుసగా ఐదోసారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన డి కన్నబాబుపై 5831 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కరణం ధర్మ శ్రీ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన రెడ్డి సత్యనారాయణపై 8737 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2009లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన జి రామానాయుడు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఏ రామూర్తి నాయుడు 6827 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన బి ముత్యాలనాయుడు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన జి రామానాయుడిపై 4761 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన బి ముత్యాల నాయుడు మరోసారి విజయం సాధించారు. టీడీపీ నుంచి పోటీ చేసిన జి రామానాయుడుపై 16,392 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. గడిచిన ఎన్నికల్లో ఇక్కడ విజయం సాధించి మూడి ముత్యాల నాయుడు వైసీపీ రెండో విడత మంత్రివర్గంలో చేరారు. వచ్చే ఎన్నికల్లో ఆయనే వైసీపీ నుంచి పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. టీడీపీ నుంచి జి రామానాయుడితోపాటు మరో నేత కూడా ప్రయత్నిస్తున్నారు. జనసేన కూడా ఇక్కడి నుంచి సీటు ఆశిస్తోంది.

# అనకాపల్లి కూల్ అయినట్టేనా

విశాఖపట్టణం, మార్చి 5 అనకాపల్లి తెలుగుదేశం పార్టీలో నెలకొన్న అసంతృప్తి దాదాపు సద్దుమణిగినట్టు కనిపిస్తోంది. ఈ సీటును పొత్తులో భాగంగా జనసేన పార్టీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ కేటాయించారు. కొణతాలకు సీటు కేటాయించిన విషయం తెలిసిన తరువాత తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఒక్కసారిగా ఆందోళనకు దిగాయి. ఇక్కడి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ ఇంటి వద్దకు చేరుకుని ఆయనకు సంఘీభావం తెలిపారు. పార్టీ అధినాయకత్వ తీరును తీవ్రంగా ఖండించిన పలువురు కార్యకర్తలు పార్టీని వీడాలంటూ గోవింద్‌కు సూచించారు. ఆ దిశగా ఆయన ఆలోచన చేస్తున్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. వైసీపీ నుంచి అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతారంటూ ఊహాగానాలు వినిపించాయి. ఈ తరహా ఊహాగానాలకు చెక్ చెప్పేలా పీలా గోవింద్ సత్యనారాయణ స్పందించారు. తన నివాసం వద్ద బుధవారం సాయంత్రం కార్యకర్తలతో మాట్లాడిన ఆయన.. పార్టీ మారే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇదే ఇంటిలో.. ఇదే పార్టీలో.. ఇదే కుటుంబంతో ఉంటానని స్పష్టం చేయడం ద్వారా పార్టీలో మారుతున్నట్టు వస్తున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. తనకు టికెట్ రాలేదని కేడర్ ఆందోళన చెందవద్దని, అధినేత, పార్టీపై తూలనాడొద్దు అంటూ కేడర్‌కు గోవింద్ సూచించారు. సంయమనం పాటించాలంటూ కోరారు. 2019లో ఓటమి తరువాత ఇదే ఇంటిలో ఉంటానని తాను చెప్పానని.. ఇప్పటికీ ఉంటున్నానని, భవిష్యత్‌లోనూ ఉంటానని స్పష్టం చేశారు. యలమంచిలి, పెందుర్తికి వెళతానంటూ ప్రచారం జరుగుతోందని.. తానెక్కడా దుకాణం పెట్టనని, ఇక్కడే ఉంటానని స్పష్టం చేశారు. సీటుతో తనకు పనికి లేదన్న గోవింద్.. ఎమ్మెల్యే అవుతానని తానెప్పుడూ ఊహించలేదని, చంద్రబాబు దయతో అయ్యానన్నారు. నా తండ్రి మీద అభిమానంతో చంద్రబాబు సీటు ఇచ్చినప్పుడు ఎంతో మంది ఆందోళనలు చేశారని, అయినా చంద్రబాబు పట్టించుకోలేదన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 2019లో ఓడిన తరువాత కార్యకర్తలు ఎంతగా అభిమానిస్తున్నారో అర్థం చేసుకున్నానని.. సీటు వచ్చినా, రాకపోయినా కుటుంబ సభ్యుడిగా ఉంటానని పీలా గోవింద్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీని కోపతాపాలతో వీడి వెళ్లేవారికి మనుగడ ఉండదని పీలా గోవింద్ పేర్కొన్నారు. ఒకవేళ వెళ్లినా మళ్లీ ఇదే పార్టీలోకి వస్తారని వెల్లడించారు. తాను పార్టీ మారే ప్రసక్తే లేదన్న గోవింద్.. టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చంద్రబాబు మళ్లీ సీఎం అవుతారని.. 2014 నుంచి 2019 వరకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నట్టుగానే.. రానున్న ఐదేళ్లు చేసుకుందామని స్పష్టం చేశారు. కొణతాలతో తనకు వైరం లేదని వెల్లడించారు. గతంలో గుడివాడ అమర్ తన ఇంటికి వచ్చాడన్నారు. నాలుగురోజులు ఆగమని చంద్రబాబు చెప్పారన్నారు. స్వప్రయోజనాలు కోసం జెండా మార్చే అలవాటు లేదని, పార్టీకి ఎప్పుడూ ద్రోహం చేయనని స్పష్టం చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు దగ్గర నుంచి తన తండ్రి, తాను పని చేస్తూ వచ్చామని, భవిష్యత్‌లో లోకేశ్ నాయకత్వంలో పని చేస్తామని గోవింద్ స్పష్టం చేశారు. ఐదేళ్లు చాలా కష్టపడ్డామని, 4900 మంది కార్యకర్తలు పింఛన్లు తీసేశారని, ఏ రోజూ కార్యకర్తలు వెనక్కి తగ్గలేదన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యంగా పని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# ఆ ముగ్గురు ఓటమే లక్ష్యంగా...

విజయవాడ, మార్చి 5 ఉమ్మడి కృష్ణా జిల్లాలో అధికార వైసీపీ.కొందరు నేతలను ఓటమే లక్ష్యంగా పావులు కదుపుతోందా ? పార్టీని వీడిన ఆ ముగ్గురు నేతలను ఓడించేందుకు ముప్పేట దాడి చేయాలని నిర్ణయించిందా ?అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కృష్ణా జిల్లాలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వారిపై అధికార పార్టీ ప్రత్యేక ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. టీడీపీ-జనసేన కూటమి తరపున బరిలోకి దిగుతున్న మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రి, నూజివీడు అభ్యర్థి కొలుసు పార్థసారథి, మైలవరం సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ను ఓడించాలన్న లక్ష్యంతో వైసీపీ హైకమాండ్ వ్యూహాలు రచిస్తోంది.వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడంతో... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టార్గెట్ గా విమర్శలు చేయడం ఆ పార్టీ అధిష్ఠానానికి ఆగ్రహం తెప్పించినట్లు తెలుస్తోంది. దీంతో ముగ్గుర్ని ఎలాగైనా ఓడించాలని, అన్ని అస్త్రాలు ప్రయోగించేందుకు రెడీ అయినట్లు సమాచారం. జిల్లాలోని మైలవరం, పెనమలూరు అసెంబ్లీ స్థానాలతో పాటు మచిలీపట్నం పార్లమెంట్ స్థానాల్లో... ఎలాగైనా గెలిచి తీరాలనే పట్టుదలతో వైసీపీ హైకమాండ్ ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. వైసీపీ నుంచి గెలిచిన ముగ్గురు నేతలు పార్టీని వీడే సమయంలో విమర్శలు చేసిన నేతలను ఎన్నికల్లో ఖచ్చితంగా ఓడించాలని కేడర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. మాజీ మంత్రి పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి... జిల్లా నుంచి మొట్టమొదట పార్టీ అధిష్టానంపై అసమ్మతి గళం వినిపించారు. ఈసారి పెనమలూరు నుంచి కాకుండా నూజివీడు నుంచి టీడీపీ తరపున పోటీ చేస్తున్నారు. ఇక్కడ నుంచి వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు బరిలోకి దిగడం ఖాయమైంది. యాదవుల ఓట్లు ఎక్కువగా ఉండటంతో...పార్థసారథి నూజివీడుకు షిఫ్ట్ అయ్యారు. అయితే పార్థసారథిని ఓడించేందుకు వైసీపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. టీడీపీ ఇన్ చార్జ్ గా పనిచేసిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావుకు టికెట్ దక్కకపోవడంతో... సీఎం జగన్ ను కలిశారు. ఆయన వైసీపీలో చేరుతారని భావించారు. అయితే మద్దరబోయిన వైసీపీలో చేరకపోవడానికి కారణం ఉన్నట్లు తెలుస్తోంది. ముద్దరబోయిన వెంకటేశ్వరరావును ఇండిపెండెంట్ గా పోటీ చేయించి... ఓట్లను చీల్చాలన్న లక్ష్యంతో వైసీపీ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. టీడీపీ ఓట్లు చీల్చడం ద్వారా పార్థసారథిని ఓడించవచ్చనే ప్లాన్ చేస్తోంది. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్... ఇటీవల చంద్రబాబు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. మైలవరంలో టీడీపీ అభ్యర్థిగా వసంత పోటీ చేయడం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఐదేళ్ళ పాటు వైసీపీలో ఉన్న వసంత... మంత్రి జోగి రమేష్ తో విభేదాలు ఉన్నాయి. అనేక అంశాల్లో ముఖ్యమంత్రి జగన్, వైసీపీ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ... టీడీపీ కండువా కప్పుకున్నారు. యాదవ వర్గానికి చెందిన సర్నాల తిరుపతి రావును వైసీపీ బరిలోకి దించింది. సాధారణ జడ్పీటీసీగా ఉన్న సర్నాల తిరుపతి రావుతోనే వసంతను ఓడించాలని ఎత్తులు వేస్తున్నట్లు సమాచారం. వసంతను ఓడించే బాధ్యతలను కొందరు సీనియర్ నేతలకు వైసీపీ అప్పగించినట్లు తెలుస్తోంది. వారికి అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు రెడీ అయింది. మచిలీపట్నం ఎంపీ బాలసౌరి వైసీపీని వీడి జనసేన కండువా కప్పుకున్నారు. బాలశౌరి టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థిగా మచిలీపట్నం పార్లమెంట్ నుంచి బరిలోకి దిగనున్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన అవనిగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబును ప్రస్తుతానికి వైసీపీ అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించింది. ముఖ్యమంత్రి జగన్ పై విమర్శలు చేసిన బాలసౌరీ ఓడించి తీరాలని వైసీపీ అధిష్టానం పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.

# తెరపైకి కాపు వర్సెస్ కమ్మ వివాదం

రాజమండ్రి, మార్చి 5 ఏపీలో కూటమి గ్రాండ్ సక్సెస్ అవుతుందని టిడిపి, జనసేన భావిస్తున్నాయి. కానీ కేవలం 24 అసెంబ్లీ స్థానాలకే జనసేన పరిమితం కావడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. తద్వారా కాపు సామాజిక వర్గం ఓటు బదలాయింపు జరగదన్న విశ్లేషణలు ఉన్నాయి. దీనిని తప్పుపడుతూ కాపు సంఘం నేతలు పెద్ద ఎత్తున లేఖాస్త్రాలు సంధించారు. అయినా సరే పవన్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తనతో ఉన్నవారే తనవారని.. ఇష్టం లేని వాళ్ళు బయటకు వెళ్ళిపోవచ్చు అని కూడా తేల్చి చెప్పారు. దీంతో హరి రామ జోగయ్య, ముద్రగడ కుటుంబాలు వైసీపీ వైపు వెళుతున్నాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే కుల చిచ్చు రగిలించే అనేక ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గాన్ని టార్గెట్ చేసుకొని కాపు, కమ్మ కులాల మధ్య అంతరం పెంచేలా చర్యలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది.రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి టీడీపీ వ్యవస్థాపక సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిట్టింగ్ లందరికీ టిడిపి టికెట్లు ఇస్తామని గతంలో చంద్రబాబు ప్రకటించారు. ఇప్పుడు పొత్తులో భాగంగా ఆ సీటును జనసేన ఆశిస్తుండడంతో వివాదం ప్రారంభమైంది. మొన్నటికి మొన్న పవన్ కళ్యాణ్ ఈ నియోజకవర్గ విషయంలో క్లారిటీ ఇచ్చారు. ఇక్కడ జనసేన అభ్యర్థి పోటీలో ఉంటారని తేల్చేశారు. గత ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన కందుల దుర్గేష్ ను అభ్యర్థిగా ప్రకటించారు. అప్పటినుంచి వివాదం ప్రారంభం అయ్యింది.గోరంట్ల బుచ్చయ్య చౌదరి కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేత. దుర్గేష్ కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకుడు. ఇద్దరూ బలమైన నేతలే. ఎవరు పోటీ చేసినా పొత్తులో భాగంగా తప్పకుండా గెలుపొందుతారు. దీంతో టిక్కెట్ కోసం ఇద్దరు నాయకులు పట్టుబడుతున్నారు. తమ అధినేతలపై ఒత్తిడి పెంచుతున్నారు. అయితే చంద్రబాబు సూచన మేరకు పవన్ దుర్గేష్ తో మాట్లాడారు. రాజమండ్రి రూరల్ బదులు నిడదవోలు టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే తన అనుచరులతో మాట్లాడి చెబుతానని దుర్గేష్ పవన్ తో అన్నారు. రోజులు గడుస్తున్న దుర్గేష్ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ఆయన సైతం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం విషయంలో పట్టుతో ఉన్నట్లు సమాచారం. దీంతో ఇక్కడ కుల రాజకీయాన్ని ప్రత్యర్థులు తెరపైకి తీసుకురావడం ఉభయ పార్టీల్లో ఆందోళన కలిగిస్తోంది.వాస్తవానికి తెలుగుదేశం పార్టీతో జనసేన పొత్తును అధికార పార్టీ వ్యతిరేకించింది. పొత్తు కుదరకూడదని భావించింది. ఒకవేళ కుదిరినా సీట్ల సర్దుబాటు దగ్గర వివాదంసృష్టించడానికి ప్రయత్నించింది. సీట్ల సర్దుబాటు సవ్యంగా జరిగినా.. ఓట్ల బదలాయింపు సక్రమంగా జరగకూడదని భావిస్తోంది. కాపు సంఘాల నేతల లేఖలు వెనుక వైసిపి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మంచం దిగని హరి రామ జోగయ్య లేఖలు ఎలా రాస్తారని.. అవి వైసిపి కార్యాలయం నుంచి వచ్చినవని అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి తరుణంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ విషయంలో.. కమ్మ వర్సెస్ కాపు వివాదాన్ని తెరపైకి తేవాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. సీఎం జగన్ సొంత సామాజిక వర్గం నేతలకు టికెట్లు ఇవ్వని తరుణంలో.. పొత్తు ధర్మం కోసం గోరంట్ల బుచ్చయ్య చౌదరిని చంద్రబాబు ఒప్పించలేరా? అని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. మున్ముందు కాపు వర్సెస్ కమ్మ వివాదాన్ని మరింత విస్తృతం చేయాలని ఒక సెక్షన్ మీడియా ప్రయత్నిస్తోంది. దానిని చంద్రబాబు, పవన్ లు ఎలా అధిగమిస్తారో చూడాలి.

# ఎన్నికల బరిలో లిక్కర్ కింగ్స్

ఒంగోలు, మార్చి 5 ఎన్నికలు సమీపిస్తున్నాయి.. అభ్యర్థుల ఎంపికలో రాజకీయ పార్టీలు సీరియస్ కసరత్తులు చేస్తున్నాయి. ఆ క్రమంలో అంగ బలం, అర్థం బలం ఉన్నవాళ్లకు ఆ యా పార్టీలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. అయితే శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లి వచ్చిన వారి పేర్లను సైతం అభ్యర్థులుగా ప్రకటించే పనిలో పార్టీలు ఉన్నాయనే ఓ ప్రచారం పోలిటికల్ సర్కిల్‌లో వైరల్ అవుతోంది. నెల్లూరు లోక్‌సభ వైసీపీ అభ్యర్థిగా శరత్ చంద్రారెడ్డిని ఎంపిక చేసినట్లు ఇప్పటికే అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన.. వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి సమీప బంధువు. అంతేకాదు ఢిల్లీ లిక్కర్ స్కామ్ ప్రధాన నిందితుల్లో ఆయన ఒకరు. అయనపై సీబీఐ, ఈడీ కేసు నమోదు చేశాయి. ఈ కేసులో ఆయన తీహార్ జైలుకు వెళ్లి, అప్రూవర్‌గా మారి బెయిల్‌పై బయటకు వచ్చారు. ఇదే స్కామ్‌లో సౌత్ గ్రూప్ తరపున ఆయన అన్నీ తానై వ్యవహరించారన్న ఆరోపణలు సైతం ఉన్నాయి. అయితే.. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఉన్నఅనిల్ కుమార్ యాదవ్‌ను నరసారావుపేట ఎంపీగా బరిలో దిగుతుండగా, నెల్లూరు జిల్లాలోని పలువురు వైసీపీ ఎమ్మెల్యేలు ఇప్పటికే ఆ పార్టీకి రాజీనామా చేసి.. తెలుగుదేశంలోకి జంప్ కొట్టేశారు. అలాగే ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ బాబాయి రూప్ కుమార్‌తో పాటు పలువురు నగరపాలక సంస్థ కార్పొరేటర్లు సైతం.. వైసీపీకి బై బై గుడ్ బై చెప్పేసి.. త్వరలో తమ రాజకీయ భవిష్యత్తు ప్రకటిస్తామని ప్రకటించేశారు. ఇక జగన్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా పార్టీని వీడడంతో.. నెల్లూరు జిల్లాలో ఫ్యాన్ పార్టీ పరిస్థితి పూర్తి అధ్వానంగా మారిపోయింది. దాంతో ఎంపీగా శరత్ చంద్రారెడ్డిని బరిలో దింపేందుకు తాడేపల్లి ప్యాలెస్‌లోని పెద్దలు పావులు కదుపుతోన్నట్లు తెలుస్తోంది.నెల్లూరు జిల్లాలో అధికార పార్టీ పరిస్థితి ఇలా ఉంటే.. ఆ పక్కనే ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి.. వైసీపీకి రాం రాం చెప్పేయడమే కాదు, రానున్న ఎన్నికల్లో తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఒంగోలు ఎంపీగా బరిలో దిగుతున్నారని.. అయితే ఆయన ఏ పార్టీ తరఫున బరిలో దిగేది త్వరలో వెల్లడిస్తామని ప్రకటించారు. ఇక ఈ మాగుంట రాఘవరెడ్డి కూడాఈ కేసులో తీహార్ జైలుకు వెళ్లి వచ్చారు. అయితే ఈ కేసులో తన కుమారుడిని బయటకు తీసుకు రావడంలో అధికార జగన్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ పెట్ట లేదంటూ.. మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆడపా దడపా తన అనుచరుల వద్ద గోడు వెళ్ల బోసుకోనే వారని.. ఆయన వైసీపీకి రాజీనామా చేయడానికి అది కూడా ఒక కారణమని పోలిటికల్ సర్కిల్‌లో ఓ ప్రచారం జరుగుతోంది. మరో వైపు.. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులుగా మాగుంట రాఘవరెడ్డి, శరత్ చంద్రారెడ్డికి టికెట్లు కేటాయిస్తే.. వారు గెలుస్తారా? అనే ఓ చర్చ సైతం వాయువేగంతో పోలిటికల్ సర్కిల్‌లో వైరల్ అవుతోంది.

# మండుతున్న బియ్యం ధరలు

విలవిలలాడుతున్న మధ్యతరగతి జనం



కాకినాడ, మార్చి 5 ఏపీలో బియ్యం ధరలకు రెక్కలు వచ్చినా వాటిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తోంది.ఏపీలో బియ్యం ధరలకు రెక్కలు వచ్చినా ప్రభుత్వం చోద్యం చూస్తోంది. నిత్యావసర వస్తువుల ధరల్లో రోజువారీ మార్పులతో సామాన్యులు విలవిలలాడుతున్నారు. వేతన జీవులు, మధ్య తరగతి ప్రజలపై భారం అధికం అవుతున్నా ప్రభుత్వం ధరల నియంత్రణ విషయంలో చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తోంది. ఆహార పదార్థాల ధరల్లో పరిస్థితి గరిష్ట స్థాయికి ధరలు పెరిగినా నియంత్రణ విషయంలో కనీస చర్యలు తీసుకోవడంలో వెనుకడుతున్నారు.ఏపీలో గత ఏడాది ఖరీఫ్ సీజన్ పంట చేతికొచ్చే సమయానికి మిచౌంగ్ తుఫాను ధాన్యం ఉత్పత్తిని దారుణంగా దెబ్బతీసింది. దీంతో మిల్లర్లు కుమ్మక్కై గిడ్డంగుల్లో సరిపడా నిల్వలు ఉన్నా కృత్రిమ కొరత ప్రారంభించారు. ఇది ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి తెలిసే జరుగుతున్నా ప్రభుత్వం ధరల నియంత్రణ విషయంలో తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ధరల పెరుగుదలకు వ్యాపారులు నెపం మిల్లర్ల మీదకు నెడితే మిల్లర్లు తమకు పై నుంచి వచ్చిన ఆదేశాలతో ధరలు పెంచుతున్నట్లు చెబుతున్నారు. ఈ ధరలు ఎందుకు పెరిగాయనే దానిపై సహేతుక కారణాలు మాత్రం కనిపించవు.బియ్యం ధరలు రోజురోజూకూ పెరిగిపోతున్నాయి. రిటైల్ మార్కెట్‌లో నాణ్యమైన బియ్యం ధరలు కిలో రూ.70కు చేరువలో ఉన్నాయి. ప్రభుత్వం వీటి ధరలను నియంత్రించకపోవటంతో సామాన్యులు పెరిగిన ధరలతో అల్లాడుతున్నారు. ఏడాది కాలంలో హోల్‌సేల్ మార్కెట్‌లో కిలోకు ధర నాణ్యత బట్టి కిలో రూ.15-20 వరకూ పెరిగింది.గత ఏడాది వచ్చిన మిచౌంగ్ తుఫాను వల్ల పంట దిగుబడి తగ్గిందని, ధాన్యం సరఫరా లేదని అందువల్ల ధరలు పెరిగాయని చెబుతూ మిల్లర్లు, వ్యాపారులు జనం నడ్డి విరిచేస్తున్నారు.గతేడాది సోనా మసూరి కిలో రూ.44-50 మధ్య ఉంటే ఇప్పుడు కనీస ధర రూ.60గా వసూలు చేస్తున్నారు. బిపిటి రూ.40లు ఉంటే ఇప్పుడు రూ.56లు ఉంది. హెచ్ఎంటి స్టీమ్ రూ.44ల నుండి రూ.61లకు, బిపిటి స్టీమ్ రూ.38 నుండి రూ.50లకు పెరిగింది. హోల్‌సేల్ మార్కెట్‌లోనే ధరలు ఈ విధంగా ఉంటే రిటైల్ మార్కెట్‌లో వీటి ధరలు మరింత పెంచేశారు. కిలోరూ.70కుపైగా వసూలు చేస్తున్నారు.ఏపీలో ఈ ఏడాది వ్యవసాయ శాఖ ముందస్తు అంచనాల్లో ఐదేళ్లలో అతి తక్కువ ఆహార ధాన్యాల ఉత్పత్తి ఉంటుందని పేర్కొన్నారు. వరి ఉత్పత్తి కూడా కనిష్టంగా ఉంటుందని లెక్కించారు. . 2023-24లో ఖరీఫ్, రబీ కలుపుకొని 85 లక్షల ఎకరాల్లో ఆహార పంటలు సాగుతాయని, 154 లక్షల టన్నుల దిగుబడులొస్తాయని మొదట అంచనా వేశారు.గత ఐదేళ్లలో ఆహార ధాన్యాల సాగు, ఉత్పత్తి ఇదే కనిష్ఠం. రాష్ట్రంలో ఆహార పంటల్లో ప్రధానమైన వరి పంట దిగుబడి తగ్గిపోయింది. ఈ ఏడాది రెండు సీజన్లు కలుపుకొని 49.25 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని, 118.40 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం న రెండవ ముందస్తు అంచనాల్లో తెలిపింది.కరువు పరిస్థితులు, అకాల భారీ వర్షాలు, మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో అతి తక్కువ ఆహార ధాన్యాల ఉత్పత్తి వస్తోంది. ఈ ప్రభావం మార్కెట్లలో దారుణంగా ఉంటోంది. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు ప్రజలకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. బియ్యం ఉత్పత్తి తగ్గితే ధరలు మరింత పెరిగే ప్రమాదం ఏర్పడుతుంది. దీనిపై ప్రభుత్వం కట్టడి చర్యలు చేపట్టకపోవడమే సమస్యగా అనలు కారణంగా కనిపిస్తోంది.2023 ఖరీఫ్‌ను వర్షాభావం వెంటాడింది. కరువు మండలాల ప్రకటనలో ప్రభుత్వం అనావృష్టి తీవ్రతను తక్కువ చేసి చూపించింది. తుఫాన్ నష్టం అంచనాల్లోనూ అలాగే వ్యవహారం చింది. కానీ పంటల సాగు, దిగుబడుల దగ్గర దాచలేకపోయింది. రబీలో ఫిబ్రవరి 7 నాటికి ఆహార ధాన్యాల సాగు ఏమంత ఆశాజనకంగా లేదు. ఆహార ధాన్యాలు సాధారణ సాగులో 67 శాతమే సాగయ్యాయి. వరి 65 శాతమే సాగైంది. ప్రభుత్వం వేసిన ముందస్తు అంచనాల మేరకు కూడా పంటలు సాగయ్యే పరిస్థితి కనిపించట్లేదు.అర్థగణాంక శాఖ వ్యవసాయ దిగుబడులపై రూపొందించే రెండవ ముందస్తు అంచనాలు డిసెంబర్, జనవరిలో వస్తాయి. ఖరీఫ్ అంచనాలు కాస్త దగ్గరగా ఉన్నా రబీ అంచనాలు ఎప్పుడూ పక్కాగా ఉండవు. 2021-22లో ఆహారధాన్యాల దిగుబడులు 169 లక్షల టన్నులొస్తాయని రెండవ అంచనాల్లో పేర్కొనగా తుదకు 154 లక్షల టన్నులే లభించాయి. వరి విషయానికే వస్తే 2021-22లో 135 లక్షల టన్నులొస్తాయనుకుంటే ఫైనల్‌గా 121 లక్షల టన్నులొచ్చాయి. 2022-23లో 133 లక్షల టన్నులొస్తాయని అంచనా వేయగా 126 లక్షల టన్నులు లభించాయి. ఈ సారి మరింత తగ్గుతుందని వ్యవసాయ శాఖ భావిస్తోంది.కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆహార ఉత్పత్తుల ధరల నియంత్రణ కోసం ప్రవేశ పెట్టిన భారత్ బ్రాండ్ ప్రచారంలో తప్ప ఆచరణలో ఎక్కడా కనిపించడం లేదు. తక్కువ ధరకు నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు అందిస్తామని ప్రకటించినా ఏపీలో వాటి విక్రయాలు పెద్దగా కనిపించడం లేదు.పట్టణాలు, పల్లెల్లో భారత్ బ్రాండ్ బియ్యాన్ని అందుబాటులోకి తెస్తే ప్రజలకు భారం తగ్గే వీలున్నా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదు. రాష్ట్రంలో దాదాపు 87శాతానికి పైగా కోటిన్నర కుటుంబాలకు రైస్ కార్డుల ద్వారా ప్రభుత్వం బియ్యం అందిస్తున్నట్టు లెక్కలు చెబుతోంది. ఈ బియ్యం కొనుగోలు నుంచి ప్రజలకు చేరేందుకు కిలోకు దాదాపు రూ.40 ఖర్చు చేస్తోంది.రైతుల నుంచి నేరుగా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసినా ధర దాదాపుగా అంతే అవుతుంది. దళారులు, మిల్లర్ల జోక్యంతోనే బియ్యం ధరల పెరుగుదలకు అసలు సమస్యగా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో గత మూడు నెలలుగా ధరల పెరుగుతున్నా సంబంధిత శాఖల మంత్రులు ఒక్కసారి కూడా స్పందించకపోవడం విచిత్రం

## నా మీద కేసులు వివరాలు ఇవ్వండి

విజయవాడ, మార్చి 5 వారం పదిరోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న వేళ నామినేషన్లు వేసేందుకు నేతలు రెడీ అవుతున్నారు. దీనిలో భాగంగా తనపై నమోదు అయిన కేసుల వివరాలు ఇవ్వాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుఆంధ్రప్రదేశ్ డీజీపీకి లెటర్ రాశారు. అందులోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. ఆయన రాసిన లేఖ వివరాలు యథాతథంగా... కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి తమపైనమోదైన కేసుల వివరాలు నామినేషన్ సమయంలో అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. గత 5 ఏళ్ల కాలంలో ప్రజాసమస్యలపై పోరాడుతున్న నాపై పలు అక్రమ కేసులు బనాయించారు. ప్రభుత్వ విధానాలపైపోరాడుతున్న కారణంగా పోలీసు స్టేషన్లలో, వివిధ ఏజెన్సీల ద్వారా కేసులు పెట్టారు. ఇలాంటి సందర్భాల్లో సంబంధిత ఏజెన్సీలు, అధికారులు నాపై పెట్టిన కేసుల విషయంలో నాకు సమాచారం ఇవ్వలేదు.ఎమ్మెల్యేగా,ప్రతిపక్ష నేతగా పనిచేస్తున్న నాపై 2019 నుంచి నమోదైన కేసుల వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను. నామినేషన్ దాఖలు చేయడానికి ఎన్నికల అభ్యర్థులు తమపై ఎక్కడ ఏ కేసు ఉందనే వివరాలుతెలియజేయాల్సి ఉంది. ఏ క్షణలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ముందుగా ఈ వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను. వ్యక్తి గతంగా నేను ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి సమాచారంపొందడం అనేది ఆచరణ సాధ్యం కాదు. కాబట్టి మీ కార్యాలయం ద్వారా కేసుల విషయంలో సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను. అని లేఖను ముగించారు. ఈ లేఖను రాష్ట్ర డీజీపీతోపాటు అన్ని జిల్లాల ఎస్పీలకు,ఎసిబి, సిఐడి విభాగాలకి కూడా చంద్రబాబు పంపించారు. రహస్యంగా ఉంచిన అక్రమ కేసులతో ప్రభుత్వం కుట్రలు చేసే అవకాశం ఉందనే అనుమానంతో ముందుగానే లేఖ రాశారని టీడీపీ నేతలు చెబుతున్నారు.నామినేషన్ ప్రక్రియలో వైసీపీ అక్రమాలకు చెక్ పెట్టేలా లేఖ ద్వారా సమాచారం కోరారని అంటున్నారు. సమాచారం లేని కేసుల విషయంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా లేఖ రాశారని చెబుతున్నారు.

## తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా కృష్ణకాంత్ పాటిల్

తిరుపతి,తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా కృష్ణకాంత్ పాటిల్ బాధ్యతలు చేపట్టారు. తిరుపతిలోని ఎస్పీ కార్యాలయంలో నూతన ఎస్పీగా ఆయన ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీ కృష్ణ కాంత్ పాటిల్ పాత్రికేయులతోమాట్లాడుతూ తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో ఎస్పీగా అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో అవకాశం వచ్చిన నేపథ్యంలో పకడ్బందీగా ఎన్నికలను నిర్వహిస్తామన్నారు. కడప, కర్నూలు లాంటి ప్రాంతాల్లో ఏఎస్పీగా పనిచేసిన అనుభవం ఉందని.. ఎంతో ప్రాముఖ్యత కలిగిన తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో ఎస్పీగా పని చేసే మొదటి అవకాశం రావడం సవాల్ గా తీసుకుని పనిచేస్తానన్నారు. ప్రపంచ నలుమూలల నుంచి తిరుపతికి వచ్చే భక్తులకు, వీఐపీలను దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన భద్రత చర్యలు చేపడతామని ఎస్పీ పేర్కొన్నారు.

## మల్లన్నకు వెంకటేశుడు వస్త్రాలు

శ్రీశైలం, మార్చి5 ,ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున భక్తులకు వసతీ గదులనునిర్మించేందుకు శ్రీశైలం దేవస్థానం అభివృద్ధికి సహకరించేందు సిద్దంగా ఉన్నామని తిరుమల తిరుపతి దేవస్థానం ఈఓ ధర్మారెడ్డి అన్నారు. శ్రీశైలంలో వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమలతిరుపతి దేవస్థానం తరుపున పట్టు వస్త్రాలు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దేశం సస్యశ్యామలంగా ఉండాలని శ్రీశైలం శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వారినికోరుకున్నామని టీటీడీ ఈఓ ధర్మారెడ్డి అన్నారుముందుగా ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న టీటీడీ ఈఓ ధర్మారెడ్డికి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి ఆలయ ఈవో పెద్దిరాజు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరంఅర్చకులు వేదపండితులు శాస్త్రోక్తంగా పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు.మయూర వాహనంపై మల్లేశుడుల్గవ రోజు భ్రమరాంబ సమేతుడైన మల్లి కార్జునస్వామి మయూర వాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీశైలం ఆలయం విద్యుత్ దీపకాంతులతో మిరిమిట్లు గొలుపుతూ భక్తులను ఆకట్టుకుంది. ఆలయంలో ఉదయంనుంచి రాత్రి వరకు అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో మయూర వాహనంలోఆవహింపజేసి అర్చకస్వాములు వాహన పూజలు నిర్వహించి ప్రత్యేక హారతులిచ్చారు.అనంతరం శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను విద్యుత్ దీప కాంతుల నడుమ కన్నులపండువగా గ్రామోత్సవానికి తరలివెళ్లారు.రాజగోపురం గుండ మయూర వాహనం స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా బాజా భజంత్రీల నడుమ బ్యాండ్ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా శ్రీశైలం పురవీధుల్లో విహరించారు. మయూర వాహనంపై స్వామిఅమ్మవార్లు విహరిస్తుండగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కనులారా దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు. ఉత్సవమూర్తుల ముందు కళాకారుల ఆటపాటలు నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈవాహనసేవ పూజ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి, ఈవో పెద్దిరాజు దంపతులు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# రేవంత్ పైనే కాంగ్రెస్ ఆశలు



విశాఖపట్టణం, మార్చి 5 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడింది. ఆ పార్టీ ఏపీ అధినేత్రిగా వైఎస్ షర్మిల పగ్గాలు చేపట్టిన తరువాత గత పదేళ్లుగా రాష్ట్రంలో కనిపించని కాంగ్రెస్ ఇప్పుడు ఉనికి చాటుకుంటున్న పరిస్థితి. వరుస సభలు, సమావేశాలతో ఆ పార్టీ క్యాడర్ లో జోష్ పుట్టించే ప్రయత్నాలు పెరిగాయి. షర్మిల రాకతో పార్టీలో జోష్ అయితే కనిపించింది కానీ, ఆ జోష్ రాష్ట్రంలో ఏవో కొన్ని స్థానాలలోనైనా పార్టీని విజయం దిశగా నిడిపించేంతగా లేదని పరిశీలకులు అంటున్నారు.ష్ట్రంలో వరుస సభలు, సమావేశాలతో రానున్న ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే కీలక నాయకులతో సభలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. మరో భారీ సభకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 11 నుంచి 13 తేదీల మధ్య విశాఖపట్నంలో న్యాయ సాధన పేరుతో సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు సభకు సంబంధించిన వివరాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి సోమవారం సాయంత్రం విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు.విశాఖలో నిర్వహిస్తున్న న్యాయ సాధన సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఏఐసీసీ ముఖ్య నేతలు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తదితరులు పాల్గొంటారని ఆయన వెల్లడించారు ఈ పరిస్థితుల్లో ఈ సారి ఎన్నికలలోనైనా సరే అసెంబ్లీలో ప్రాతినిథ్యం ఉండి తీరాలన్న పట్టుదల ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ హై కమాండ్ షర్మిలకు తోడుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రచార బాధ్యతలు అప్పగించే యోచనలో ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు ఏపీ స్టార్ క్యాంపెయినర్ గా రేవంత్ రెడ్డికి బాధ్యతలు అప్పగించే నిర్ణయాన్ని ఇప్పటికే కాంగ్రెస్ హై కమాండ్ తీసేసుకుంది. రాష్ట్ర విభజన ముందు వరకూ రాష్ట్రంలో అత్యంత బలంగా ఉన్న కాంగ్రెస్ పరిస్థితి విభజన తరువాత ఉనికి మాత్రంగా మిగిలిపోయిన సంగతి తెలిసిందే. ఆ పార్టీలో సీనియర్లు, క్రియాశీలంగా వ్యవహరించే నేతలూ అందరూ వేరే వేరే పార్టీల్లో సర్దుకున్నారు. అలా సర్దుకోలేనివారు రాజకీయంగా క్రియాశీలంగా వ్యవహరించడం మానేశారు. కేవీపీ, పల్లంరాజు, రఘువీరారెడ్డి ఇలా పార్టీ వాయిస్ ను గట్టిగా వినిపిస్తారన్న పేరున్న నేతలే కాకుండా, రాష్ట్ర విభజనను తీవ్రంగా వ్యతిరేకించి లగడపాటి, ఉండవల్లి వంటి అంతో ఇంతో ప్రజా సంబంధాలు ఉన్న వారు రాజకీయాలకు దూరమయ్యారు. దీంతో గత పదేళ్లుగా ఏపీలో కాంగ్రెస్ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోయింది. పార్టీ కార్యక్రమాలు లేవు. ఒక వేళ ఏమైన కార్యక్రమం తలపెట్టినా చురుకుగా పాల్గొనే నేతలు లేరు, క్యాడర్ లేదు. దీంతో ఆ పార్టీ నామమాత్రంగా మిగిలిపోయింది. ఎన్నికలలో ఆ పార్టీ తరపున పోటీ చేయడానికి అభ్యర్థులే కరవైన పరిస్థితి. ఈ తరుణంలో 2024 ఎన్నికలలో ఎలాగైనా అసెంబ్లీలో ప్రవేశించాలన్న సంకల్పంతో రాష్ట్ర కాంగ్రెస్ కు కాయకల్ప చికిత్స చేస్తున్నది పార్టీ అధిష్ఠానం. ఇందు కోసం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచే వ్యూహరచన ప్రారంభించింది. తెలంగాణ ఎన్నికలకు ముందు షర్మిల తన వైఎస్సార్టీపీని కాంగ్రెస్ లో విలీనం చేసి ఆ రాష్ట్రంలో కీలక పాత్ర పోషించేందుకు ముందుకు వచ్చినప్పటికీ, హై కమాండ్ ఆమెతో పలు మార్లు చర్చించి.. విలీనం లేకుండా ఆ పార్టీ పోటీ నుంచి దూరంగా ఉండేలా వ్యూహాత్యకంగా వ్యవహరించింది.వైఎస్సార్టీపీ పోటీ నుంచి తప్పుకోవడంతో తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్ లబ్ధి పొందిందనడంలో సందేహం లేదు. ఆ తరువాత ఆమె తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టారు. ఇక్కడ కూడా కాంగ్రెస్ అధిష్ఠానం వ్యూహాత్మకంగానే వ్యవహరించింది. పార్టీని విలీనం చేసిన షర్మిలను ఆమె కోరినట్లుగా రాజ్యసభకు పంపడం కాకుండా రాష్ట్ర ఎన్నికల బరిలోనే దింపాలని నిర్ణయించింది. దీని వల్ల వైఎస్ తనయగా షర్మిల వైఎస్ జగన్ ను గట్టిగా దెబ్బతీయగలుగుతారని భావించింది. అందుకు అనుగుణంగానే వైఎస్ షర్మిల ఎంట్రీతో జగన్ పార్టీలో కలకలం రేగింది. షర్మిల జగన్ పై నేరుగా చేస్తున్న విమర్శలు వైసీపీలో భూకంపం పుట్టిస్తున్నాయి. అయితే షర్మిల ఎంట్రీ జగన్ పార్టీని అయితే బలహీనం చేయగలిగింది కానీ, కాంగ్రెస్ హైకమాండ్ కోరుకున్నట్లుగా రాష్ట్రంలో కొన్ని స్థానాలలోనైనా పార్టీని గెలుపు వైపు నడిపించగలదా అంటే అనుమానమే అన్న భావన కాంగ్రెస్ శ్రేణుల్లోనే వ్యక్తం అవుతున్నది. దీంతో పార్టీలో మరింత జోష్ నింపాలంటే.. ఏపీలో కూడా మంది ఫాలోయింగ్ ఉన్న రేవంత్ ను రంగంలోకి దింపడమే మార్గమని హైకమాండ్ భావిస్తోంది. అందుకే రేవంత్ ను ఏపీలో విస్తృతంగా ప్రచారం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. గతంలో తెలంగాణ కాంగ్రెస్ లోని షర్మిల ఎంట్రీ అన్న వార్తలు విస్తృతంగా వినిపిస్తున్న సమయంలోనే రేవంత్ ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ లో ఏం పని లేదనీ, ఆమె ఏపీకి వెడితే అన్ని విధాలుగా తాను సహాయ సహకారాలు అందిస్తాననీ చెప్పిన విషయాన్ని వారిక్కడ ప్రస్తావిస్తున్నారు. ఇప్పుడు హైకమాండ్ రేవంత్ ను అదే పని చేయమంటోందంటున్నారు. అంటే తెలంగాణ ఎన్నికలకు ముందే.. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ వ్యూహ రచన చేసి ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఈ నెల 11న విశాఖలో పర్యటించనున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 11న ఏపీ కాంగ్రెస్ భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని తలపెట్టింది. ఆ కార్యక్రమానికి రేవంత్ హాజరు అవుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న రేవంత్ కు ఏపీలో కూడా మంచి పరిచయాలున్నాయి. పార్టీలకు అతీతంగా పలువురు నేతలతో ఆయనకు పరిచయాలు, స్నేహం ఉంది. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ఆ పరిచయాలు, స్నేహంతో ఏపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం ఆయన పని చేస్తారని అంటున్నారు.

## నగదు స్వాధీనం

తిరుపతి,తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, కార్వేటినగరం పోలీసులు వాహన తనిఖీలలో భాగంగా కోటి రూపాయల 9 లక్షల,44 వేల రెండు వందల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. కార్వేటినగరంలో సోమవారం సాయంత్రం పోలీసులు తమ విధులలో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎస్సై వెంకటకృష్ణ, తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా 1 కోటి 9 లక్షల,44 వేల 200 రూపాయల నగదు ను మరియు ఆ నగదును తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు.నగిరి డిఎస్పి పవన్ కుమార్ కార్వేటి నగరం సర్కిల్ సీఐ సత్య బాబు, ఆధ్వర్యంలో తిరుపతి అసిస్టెంట్ ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ కు నగదును పంపిస్తున్నట్లు తెలిపారు. ఆర్కే పేట నుండి పుత్తూరు కు తరలిస్తున్న సుందరం సుధాకర్ నగదును పట్టుకున్నారు.

## గిరిజన సంఘం ధర్నా

పార్వతీపురం ,పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం పోడు సాగు కు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఏపీ వ్యవసాయ కార్మిక, ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేసారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. పెద్దల వద్ద ఉన్న అన్యాక్రాంతం భూములు గిరిజన లకు పంచిపెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్వో కి వినతిపత్రం అందజేశారు

## ఎమ్మెల్యేలకు వ్యూహం కష్టాలు...

నెల్లూరు, మార్చి 5 రామ్ గోపాల్ వర్మ వ్యూహం సినిమా విడుదలైంది. వైసీపీ అనుకూల మీడియా, సోషల్ మీడియాలో వారి అనుకూల హ్యాండిళ్లు మాత్రం సినిమాని ఆకాశానికెత్తేశాయి. కానీ వాస్తవంలో వర్మ సినిమాలు ఇప్పుడెలాఉంటున్నాయో అందరికీ తెలుసు. పార్టీ పేరు వాడుకోకుండా, వైరి వర్గంపై ఇష్టం వచ్చినట్టు సెటైర్లు వేయకుండా తీసిన యాత్ర-2 కూడా థియేటర్లలో ఎక్కువ రోజులు నిలబడలేదు. ఇక వ్యూహం సంగతి వేరే చెప్పక్కర్లేదు,పూర్తి స్థాయిలో సెటైరిక్ గా తెరకెక్కిన వ్యూహం టాక్ ఆఫ్ ది ఏపీగా మారింది కానీ.. ఆ స్థాయిలో జనాల్ని థియేటర్లకు రప్పించలేకపోయిందనే వాదన ఉంది. అయితే ఈ వ్యూహంతో ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలకు పెద్దచిక్కొచ్చి పడింది. సినిమాని వారి వారి ప్రాంతాల్లో ఉచితంగా ప్రదర్శించాల్సిన అగత్యం వారికి ఏర్పడింది. వ్యూహం సినిమాకు టీడీపీ బ్యాచ్ ఎలాగూ రాదు. పోనీ వైసీపీలో అభిమానులెవరైనా టికెట్ కొనుక్కుని చూస్తారాఅంటే.. వర్మ క్వాలిటీ తెలిసిన వారికి అంత ఆసక్తి ఉంటుందని అనుకోలేం. అందుకే ఇప్పుడీ సినిమాని ఉచిత ప్రదర్శనగా థియేటర్లలో వేస్తున్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని ఓ థియేటర్లో వ్యూహం సినిమానిఉచితంగా ప్రదర్శిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఉచిత ప్రదర్శన జరగనుండటం ఇక్కడ విశేషం. అధిష్టానం ఆదేశించిందో లేక ఎమ్మెల్యే అత్యుత్సాహమో తెలియదు కానీ.. వ్యూహానికి ఓరేంజ్ లో బాకాలూదాలని డిసైడ్ అయ్యారు. అందుకే ఈ సినిమా ఉచిత ప్రదర్శనకు తానే రిబ్బన్ కటింగ్ చేయబోతున్నారు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి. ఈ ఉచిత ప్రదర్శనకు ఎమ్మెల్యే హాజరవుతున్నారంటూ ఆయనకార్యాలయం నుంచే ప్రకటన విడుదల కావడం విశేషం. ఎమ్మెల్యేనే నేరుగా వస్తున్నారంటే ఇక సినిమాకు కావాల్సినంత పబ్లిసిటీ రావడం ఖాయం. అది కూడా ఉచితంగానే. ఉచితంగా ప్రదర్శించే ఈ సినిమాకు ఎమ్మెల్యేఉచిత పబ్లిసిటీ ఇస్తున్నారనమాట. ఈ ఉచిత సినిమా వ్యవహారంపై టీడీపీ నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే ఇలా ఉచిత సినిమాలు ప్రదర్శించడమేంటని ప్రశ్నిస్తున్నారుటీడీపీ నేతలు. ఉచిత ప్రదర్శనకు పరిమితమైతే పర్లేదు, తానే స్వయంగా వచ్చి ఆ ప్రదర్శనకు పబ్లిసిటీ చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని అంటున్నారు. సినిమా ఫ్లాప్ కావడం వల్లే ఇలా వైసీపీ ఎమ్మెల్యేలు హైప్తేవాలని చూస్తున్నారని కౌంటర్లిస్తున్నారు. మొత్తమ్మీద వ్యూహం సినిమా విడుదలకు ముందు, విడుదల తర్వాత కూడా వార్తల్లో నిలవడం విశేషం.

## మడకశిర టీడీపీలో కుమ్ములాటలు

మడకశిర,శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర తెలుగుదేశం పార్టీలో వర్గవిభేదాలు భగ్గుమంటున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గం ఒకవైపు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్గం మరోవైపు ఎడమొహం పెడమొహంగా వుంటున్నారు. తాజాగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ప్రస్తుత టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ అభ్యర్థిగా వద్దంటూ గుండుమల తిప్పేస్వామి వర్గం ఈరోజు ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ర్యాలీలో భాగంగా చంద్ర అనే కార్యకర్త ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకునే ప్రయత్నం చేశాడు. మడకశిర ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థిగా సునీల్ కుమార్ ను తప్పించి చంద్రబాబు నాయుడు గారు న్యాయం చేయాలని నిప్పు అంటించుకునే ప్రయత్నం చేశాడు. ఇంతలో అక్కడ ఉన్న తోటి కార్యకర్తలు, గుండుమల తిప్పేస్వామి వెంటనే అప్రమత్తమై, చంద్ర వంటిపై నీళ్ళు పోసి ఆత్మహత్య ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఈ నెల 7వతేదీన నారా లోకేష్ మడకశిర పర్యటన నేపథ్యంలో వర్గ విభేదాల నిప్పు ఎలా రాజూకుంటుందో అని మడకశిర ప్రజలు చర్చించు కుంటున్నారు.

## ఎంపి రెడ్డప్ప కు పరాభవం

కుప్పం ,కుప్పంలో మహిళా దినోత్సవ వేడుకల్లో ఎంపీ రెడ్డెప్ప హాట్ కామెంట్స్ చేసారు. అంగన్వాడీలతో మహిళా దినోత్సవ సమావేశంలో సీఎం జగన్ కు సపోర్ట్ చేస్తారా లేదా అన్న ప్రశ్నకు కేవలం 25 శాతం మందే అంగన్వాడీలు చేతులు పైకెత్తారు.భరత్ కు అంగన్వాడీలు సహకరించాలని ఎంపీ రెడ్డెప్ప కోరారు. అంగన్వాడీలకు సీఎం జగన్ ప్రభుత్వం వచ్చాకే మేలు జరిగింది, ప్రభుత్వం వచ్చాక కుప్పం నియోజకవర్గంలో అంగన్వాడీ బిల్డింగులు ఎన్ని వచాయో బేరీజు వేసుకోవాలని ఎంపీ రెడ్డెప్ప కోరారు. మహిళా దినోత్సవ వేడుకల సభ కాస్త వైసిపి ఎన్నికల కాంపెయిన్ సభగా మారడంతో అంగన్వాడీలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. దీంతో అసహనంతో ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ లు సభ నుండి బయటికి వచ్చేశారు..

## వైసీపీకి మంత్రి గుమ్మనూరు జయరాం రాజీనామా

విజయవాడ వైసీపీకి మంత్రి గుమ్మనూరు జయరాం రాజీనామా చేసారు. మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నా. - వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నానని వెల్లడించారు. - చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరుతున్నా. - ఇవాళ్టి జయహో బీసీ సభలోనే టీడీపీలో చేరతానని అన్నారు. - కర్నూలు ఎంపీగా వెళ్లాలని జగన్ అడిగారు. - కర్నూలు ఎంపీగా వెళ్లడం ఇష్టం లేదు. - జగన్ విధానాలతో విసుగుచెంది రాజీనామా చేస్తున్నానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ తరపున గుంతకల్లు నుంచి పోటీ చేస్తానని అన్నారు. జగన్ గుడిలో శిల్పం మాదిరిగా తయారయ్యారు.- తాడేపల్లిలో ఇద్దరు పూజారులు ఉన్నారు. - సజ్జల, ధనుంజయరెడ్డి చెప్పిందే జగన్ చేస్తున్నారని అన్నారు.

## వేటగాళ్ల ఉచ్చులో పెద్ద పులి

నంద్యాల ,నంద్యాల జిల్లా ఆత్మకూరు అటవీ రేంజ్ పరిధిలోని ముసలిమడుగు బీట్ లో వేటగాళ్ల ఉచ్చులో పెద్దపులి పడింది. ఉచ్చును పెకిలించి ఉచ్చుతో సహా అడవిలో తిరుగుతుండగా గత నెల 25వ తేదీన ట్రాప్ కెమెరాల్లో ఫారెస్ట్ అధికారులు గమనించారు.

గత పది రోజుల నుంచి మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఫారెస్ట్ అధికారులు దాదాపు 50 మంది సిబ్బందితో కలిసి రిస్క్యూ ఆపరేషన్ కొనసాగించారు. మంగళవారం తెల్లవారుజామున పులికి మత్తుమందు ఇచ్చి బంధించి ఉచ్చును తొలగించారు. ఉచ్చు లో పడ్డ పులి ఆడపులి అని 3సంవత్సరాల వయస్సు ఉంటుందని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం బైర్లుటి బేస్ క్యాంపులోని వెటర్నరీ వైద్యుల సమక్షంలో పెద్ద పులి కి చికిత్స అందిస్తున్నారు. చికిత్స అనంతరం పెద్దపులిని తిరుపతికి తరలించే యోచనలో అడవి శాఖ అధికారులు వున్నారు.

## దివ్యాంగుల మహాగర్జన కరపత్రం విడుదల



బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి 5 మార్చి:తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలోని స్థానిక సిల్వర్ ఫ్యాక్టరీ ఆవరణలో అనపర్తి నియోజకవర్గస్థాయి దివ్యాంగ సంఘాల సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్లోని దివ్యాంగుల కోర్కెల సాధనకై మంద కృష్ణ మాదిగ తలపెట్టిన మార్చి 9 వ తారీకు అమరావతి ప్రాంతంలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా గల గ్రౌండ్ నందు జరిగే దివ్యాంగుల మహా గర్జన నిమిత్తము కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా దివ్యాంగ సంఘాల నాయకులు మాట్లాడుతూ దివ్యాంగుల పింఛన్ ను 6000 రూపాయలకు పెంచాలని దివ్యాంగులు అందరికీ 35 కేజీల అంచోదయ బియ్యం కార్డులు మంజూరు చేయాలని దివ్యాంగులకు 200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లులో రాయితీ కల్పించాలని దివ్యాంగులకు చదువుతో నిమిత్తం లేకుండా వివాహ ప్రోత్సాహక బహుమతి లక్షన్నర రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అలాగే అన్ని ప్రముఖ రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా తమ డిమాండ్లను గుర్తించాలని ఈ మేరకు దివ్యాంగులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను వెల్లడించేందుకుగాను మార్చి 9 వ తారీకు దివ్యాంగుల మహా గర్జనకు పెద్ద ఎత్తున దివ్యాంగులు వచ్చి ఈ సభను జయప్రదం చేయాలని సమావేశం కోరింది ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం ఐక్యత దివ్యాంగుల సంఘం నాయకులు తాతలు బ్రహ్మానంద రెడ్డి, నల్లమిల్లి సురేష్ రెడ్డి,కొవ్వూరి హరినాథ్ రెడ్డి మరియు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా నాయకురాలు పలివెల ఉమాదేవి, బొంక సత్తిబాబు, పోలపల్లి ప్రసాద్ ,పెదపూడి మండలం దివ్యాంగుల సంఘం అధ్యక్షులు గుత్తుల మల్లికార్జున రావు, రంగంపేట మండలం దివ్యాంగుల సంఘం అధ్యక్షులు కురుకూరి హరిబాబు పాల్గొన్నారు

## చలో విజయవాడకు తరలిన హమాలి కార్మికులు



సామర్లకోట శ్రీపస్తనం ప్రతినిధి:ఏపీ బేవరేజ్ హమాలీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పెరిగిన రేట్లకనుగుణంగా దిగుమతి కూలి రేట్లు పెంచాలని,పిఎఫ్,ఈఎస్ఐ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చేపట్టిన చలో విజయవాడ ఆందోళనకు సామర్లకోట ఐఎంఎల్ డిపో నుండి హమాలీ కార్మికులు తరలి వెళ్లారు.సామర్లకోట,అమలాపురం డిపోలకు చెందిన హమాలి కార్మికులు ఈరోజు ఉదయం ఫాస్ట్ పాసింజర్ ఎక్స్ప్రెస్ లో విజయవాడకు తరలి వెళ్లారు.విజయవాడ ఎండి కార్యాలయం వద్ద హమాలీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం ధర్నా ఆందోళన చేపట్టారు.సామర్లకోట నుండి తరలి వెళ్లిన వారిలో డిపో యూనియన్ నాయకులు బి.ఆదినారాయణ,వి.గోవిందు, యు.సతీష్,కె.దుర్గాప్రసాద్,ఎం .వీరబాబు,బి.రామారావు తదితర కార్మికులు ఉన్నారు.

## కోటలో పోలీసు,సిఆర్పిఎఫ్ బలగాలు కవాతు

సామర్లకోట శ్రీ ప్రస్తావం ప్రతినిధి:రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సామర్లకోట పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు గాను ప్రజలు స్వేచ్ఛగా,నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని పెద్దాపురం డి.ఎస్.పి కే.లతా కుమారి పేర్కొన్నారు.కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం సామర్లకోట పట్టణ పరిధి బ్రౌన్ పేట,సీతారామ కాలనీ సామర్లకోట మెయిన్ రోడ్డులో సీఆర్పీఎఫ్ దళాలతో కలిసి కవాతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డి.ఎస్పీ ఈశ్వర్ యశ్వంత్,సామర్లకోట సి.ఐ డి. సురేష్,ఎస్ఐ.లు మూర్తి,మౌనిక తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా నూతన ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు.

### పూజలలో పాల్గొన్న ఆలయ ఛైర్మన్, సర్పంచ్ తదితరులు.



నంద్యాల/ రుద్రవరం- శ్రీ ప్రస్థానం:- మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో కొలువైన లక్ష్మీదేవి, చెన్నకేశవ ,లక్ష్మీ నరసింహ స్వామి ధ్వజ స్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి సాయి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్ పాణ్యం నాగేష్, సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి, దేవాలయ కమిటీ చైర్మన్ శూలం ప్రభాకర్ తదితరులు భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పూజలు నిర్వహించారు. 5 ,6 ,7, తేదీలలో ధ్వజ విగ్రహ ప్రతిష్ట వేడుకలు జరుగుతున్నాయని ఇందులో భాగంగా మొదటి రోజున మహాగణపతి పూజ, పుణ్యహ వాచనం, కలశ స్థాపన, యంత్ర స్థాపన, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# పంట పొలాలకు నీరు అందక నష్టపోతున్న కరకుదురు రైతులు





పెదపూడి శ్రీ ప్రస్థానం ప్రతినిధి 5 మార్చి: కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో పంట పొలాలకు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నీరు లేక పంట పొలాలన్నీ ఎండిపోయాయని నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ,మా గ్రామానికి నీరు రావాలంటే చింతపల్లి లాకు మీద నుంచి రావాలని నీరు కావాలని అధికారులను అడిగితే వాళ్లు మాకు మీటింగ్ పెట్టి వంతులు ప్రకారంగా పంటపొలాలకు నీరు పెట్టుకోవాలని అధికారులు సూచించారని ,కానీ మా పంట పొలాలకు నీరు రావడంలేదని నీరు లేక మా పంట పొలాలన్నీ ఎండిపోతున్నాయని మేము ఇంకా వ్యవసాయం చేయడం మానేద్దాము అనుకుంటున్నామని అన్నారు ఈ అధికారి కూడా మమ్మల్ని పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా మా బాధలు అధికారులు పట్టించుకోవాలని లేకుంటే జిల్లా కలెక్టర్ కలుస్తామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ,ఈ కార్యక్రమంలో నున్న చక్రధర, నక్క బాబురావు ,పోలిశెట్టి రామకృష్ణ ,పాఠం శెట్టి లక్ష్మణరావు ,చింతలపూడి వెంకన్న , సాన కాట్రాజు, పెమ్మనబోయిన సింగరం, పెమ్మనబోయిన వెంకన్న ,ఎలు బండి రాజు ,పబ్బినిడి గంగరాజు ,పబ్బినిడి ఆదినారాయణ ,వసంత రాజు, తోటకూర శ్రీను ,నరాలశెట్టి సత్తిబాబు ,అడపా గోవిందు, దేగల శ్రీను , నున్న సత్యనారాయణ ,నక్క వెంకన్న, ఏటికూరి శేషగిరి, మరియు రైతులు

# జాతర కోసం ముందస్తు జాగ్రత్తలు

### ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు గూళ్యం ఎల్లప్ప.





హాలహర్వి ప్రస్థానం న్యూస్ మార్చ్ 05 :- శ్రీ శరణు శ్రీ గాది లింగేశ్వర స్వామి జాతర కోసం ముందస్తు జాగ్రత్తగా అభివృద్ధి పనులు చేయలిగూళ్యం ఎస్సీ పాత కాలనీ లో కొళాయి నీళ్ళు లేక చాలా ఇబ్బందులకు పడుచున్నారు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు గూళ్యం ఎల్లప్ప అన్నారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండల పరిధిలో గూళ్యం గ్రామంలో వెలసిన శ్రీ శరణు సిద్దేశ్వర స్వామి, శ్రీ శరణు గాదిలింగేశ్వర స్వామి గురు శిష్యుల జోడు రథోత్సవం 14-03-2024 తేదిన గురువారం జరుగును ఈ సందర్భంగా ఈరథోత్సవము ను చూడడానికి కర్నాటక ,మహారాష్ట్ర, తెలంగాణ ,తమిళనాడు మన రాష్టాం నుండి లక్షలాది భక్తులు గూళ్యం గ్రామానికి వస్తారు వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా చూడాలని కోరుచున్నాను ఇక్కడ ప్రజలు నీటి సమస్య కొరకు చాలా ఇబ్బంది పడుతున్నారు. జాతరకు వచ్చు భక్తులకు నీటి సమస్య లేకుండా చూడాలని కోరుచున్నాము. గూళ్యం గ్రామానికి చుట్టు ప్రక్కల ఉన్నటువంటి రహదారులు ముఖ్యంగా హాలహర్వి నుండి గూళ్యం వరకు రోడ్డుకు రెండు ఇరువైపులా కంపచెట్లు పెరిగినవి బస్సులు, ఆటోలు ఇతర వాహనాలు రావడానికి రెండు వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు రోడ్డు దిగడానికి చాలా ఇబ్బంది గా ఉన్నది కావున రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి కంప చెట్లను జె.సి.బి. తో తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. రోడ్డుకు రెండు వైపులా గ్రావెల్ వేసి వాహనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరుచున్నాము బాపురం నుండి గూళ్యం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా గుంతలు మయం అయినది ఈ రోడ్డు బాగు చేయకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున ఆ రోడ్డును బాగు చేయాలని కోరుచున్నాము గ్రామము లో దోమలు బెడద చాలా ఎక్కువ అయినదని దోమల మందు కొట్టించాలని, నీటిసమస్య, విద్యుత్ అంతరాయం లేకుండా, డ్రైనేజ్,వీదిలైట్లు, హెల్త్ సెంటర్ , బస్సు సౌకర్యం, పోలీస్ సిబ్బంది అన్నీ ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించేవిదంగా అన్నీ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసి అభివృద్ధి పనులు చేయించాలని కోరుచున్నాము. వచ్చిన భక్తులకు ట్యాంకర్ ద్వారా నీటి సౌకర్యం కల్పించి జోడు రథోత్సవం ను దిగ్విజయంగా జరిపించాలని అధికారులను కోరుచున్నాము ముఖ్యంగా జోడు రథోత్సవం తేదీ 14-03-2024 న జరుగును ఈవిషయం తెలుసుకొని ముందు జాగ్రత్తగా అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాధికారులను కోరుచున్నాము.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా క్షయ వ్యాధి నివారణ జరుగుతుంది.... డాక్టర్ దుర్గాదేవి



బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి 5 మార్చి :తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం దుర్గాదేవి ఆధ్వర్యంలో జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా డాక్టర్ దుర్గాదేవి చేతుల మీదుగా నిక్షయ మిత్ర పవర్ గ్రిడ్ సంస్థ వారు ఇచ్చి పోషక ఆహార కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ ప్రదాన మంత్రి ముక్తి భారత్ అభియాన్ పెరుట ప్రతినెలా వారికి ఈ పోషక ఆహారం ని అందించడం జరుగుతుందని అంతేకాకుండా జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం ద్వారా ప్రజలకు క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని అనంతరం పోషక ఆహార కిట్లను అందించడం జరుగుతుందని ఈనెల సుమారు పదిమంది క్షయ రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఇట్లు మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎస్ బి.మహీష్ బాబు మరియు పి.హెచ్.సి. సిబ్బంది పి.హెచ్ యన్. ఎం. ప్రభావతి. హెల్త్ సూపర్ వైజర్స్. ఎం.సోమ రాజు, స్టాప్ నర్సుఅర్.మేరి సుజాత, పాళ్ళ మిష్టి ఏస్ కె. ఫాతిమా, డి. సత్యవత్రి, ఎం పి హెచ్ ఎస్ హెచ్ పి. కృష్ణంరాజులు. ఆరోగ్య కర్తలు పాల్గొన్నారు

## గోరు ముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టిక ఆహారం ఎంఈవో శివరామకృష్ణ



సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకాన్ని అమలు చేస్తూ రోజుకొక మెనూను ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని సామర్లకోట మండల విద్యాశాఖ అధికారి వై.శివరామకృష్ణయ్య పేర్కొన్నారు.మంగళవారం సామర్లకోట యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్ లో మధ్యాహ్న భోజన పథకమును శివరామకృష్ణయ్య పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.మంగళవారం పాఠశాలలో పులిహోర దొండకాయ పచ్చడితో మెనూ ను 95% విద్యార్థినీ విద్యార్థులు స్వీకరించినారని తెలియజేశారు.పాటశాలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులు అందరూ భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు యు.సత్యనారాయణకు ఆదేశాలను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యస్ జే కెనడీ బాబ్,టీఎస్ పద్మావతి,ఎస్ శ్రీదేవి,బీవీ తేజోలతలు పాల్గొన్నారు.

## మే నెలలో క్రైస్తవ యువకుల జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:రానున్న మే నెలలో కాకినాడ జిల్లా లోని 21 మండలాలకు చెందిన క్రైస్తవ యువకులకు కాకినాడ మెక్లారిన్ హైస్కూల్ గ్రౌండ్స్ నందు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎ.ఐ.సి.సి పెద్దాపురం రిజియన్ కార్యవర్గం సభ్యులు పేర్కొన్నారు.మంగళవారం సామర్లకోట శాంతి బాప్టిస్ట చర్చిలో నిర్వహించిన కాకినాడ జిల్లా మరియు పెద్దాపురం రిజియన్ ఎ.ఐ.సి.సి ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించగా జిల్లా అధ్యక్షులు రిక్కిగూటం రెవ ఎమ్ స్టీఫేన్ అనంద్,మిస్పా విజయ కుమార్ పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా స్థాయి లో క్రైస్తవ యువకుల కొరకు ప్రత్యేకంగా క్రికెట్ టోర్నమెంట్ ని నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దాపుర రిజియన్ ఎఐసిసి అధ్యక్షులు రెవ వి.జాన్,ఉపాధ్యక్షులు ఆర్ లాజరస్, రెవ ఎ చంటి,రెవ.ఎమ్ ఎ జెమ్స,బిషప్ డా.టి బ్లెస్సింగ్,రెవ. ఎమ్.ఎన్.గిద్యోను, రెవ.ఎమ్.రాజేష్ రెవ.కే.జయబాబు,డి.జీ.సుదిర్ మరియు క్రీకెట్ టొర్నమెంట్ నిర్వహకులు ప్రవిణ్ భెన్ని,తదితరులు పాల్గొన్నారు.

## భర్త పై కోపంతో భార్య ఆత్మహత్య యత్నంరక్షించిన జిఆర్పి.పోలీసులు



సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:రైలు క్రింద పడి ఆత్మహత్యకు ప్రయత్నించిన వివాహితను సామర్లకోట జిఆర్పి పోలీసులు రక్షించిన ఘటన మంగళవారం సామర్లకోట రైల్వే స్టేషన్లో నెలకొంది.సామర్లకోట మండలం వి.కే రాయపురం గ్రామానికి చెందిన మలిరెడ్డి నాగ మహలక్ష్మి తన భర్త ఎంత చెప్పిన వినకుండా అప్పులు చేయడంతో తన భర్త పై కోపంతో తన చిన్న కుమార్తెని వెంట పెట్టుకుని సామర్లకోట రైల్వే స్టేషన్ కి చేరుకుని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించగా పల్స్ పోలియో డ్యూటీలో ఉన్న సిబ్బంది స్థానిక జిఆర్పి పోలీసులకు సమాచారం అందించడంతో అప్రమత్తమైన పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని నాగ మహాలక్ష్మిని తన కుమార్తెను రక్షించారు.అనంతరం పోలీసులు భర్త శివ దుర్గను జిఆర్పి పోలీస్ స్టేషన్ కి పిలిపించి భార్య భర్తలు ఇద్దరికీ కౌన్సిలింగ్ నిర్వహించి ఇంటికి పంపించారు.

### కర్ణాటక మద్యంపై మెరుపు దాడులు చేసి ఆరు బాక్సులు స్వాధీనం..!

**ఎసైఐ మహేష్ కుమార్, నాగరాజ్ ,విక్టర్ బాబు,..!**

శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్ద కడుబూరు మండలంలోని కంబలదిన్నె గ్రామ శివారులోని బాట మారెమ్మ గుడి దగ్గర కర్ణాటకలోని గిలక సుగర్ క్యాంప్ నుండి మల్కాపురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆరు బాక్సులు కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా మంగళవారం ఎస్సై మహేష్ కుమార్ పోలీసులతో దాడులు నిర్వహించారు, వారి నుండి కర్ణాటక మద్యాన్ని మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు, ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ విక్టర్ బాబు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757